# కందిలి

www.kandilinews.com

న్యూస్.. దారిచూపే దీప శిఖ

శుక్రవారం | 24.04.2026 సంపుటి: 01 | సంచిక: 257 | వెల: రూ. 4 /- TGTEL/25/A 1800




మీ ప్రాంతంలోని సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదా? అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా ప్రయోజనం కనిపించడం లేదా? ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారా?.. ఇలాంటి సమస్యలు ఏవైనా సరే.. 'కందిలి' దృష్టికి తీసుకురండి.

**70365 45130**

నంబరుకు వాట్సాప్ చేసి వివరాలు అందించండి. అధికారుల దృష్టికి తీసుకెళ్లేలా కథనాలు అందించి, సమస్యల పరిష్కారానికి మా బాధ్యతగా కృషి చేస్తాం.

ఇట్లు.. టీం కందిలి






# వాసవి మహాసంస్థాన్

తేది : 24-04-2026

మొట్ట మొదటిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం
రాష్ట్ర ముఖ్యమంత్రి గారు వాసవీ మాత జయంతి ఉత్సవాలను
రాష్ట్రప్రభుత్వ అధికార వేడుకగా (పండుగ గా) ప్రకటించినందుకు
**రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ॥శ్రీ॥ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి**
ధన్యవాదములు తెలుపుచు.



## పాలభిషేకం చేయబడును.

తేది: 24-04-2026 నాడు ... సమయం: 10:00 గం॥

**ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా**

ఇట్లు :
సంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ
సంగారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం,
సంగారెడ్డి పట్టణ ఆర్యవైశ్య మహిళ సంఘం,వాసవి క్లబ్ సంగారెడ్డి, సంగారెడ్డి పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం,

# ప్రతిపక్షంలో ఒకలా... అధికారం వస్తే మరోలా



- ఏ పార్టీ వారు మాట్లాడినా తప్పే!
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

**కందిలి, సంగారెడ్డి**

'ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా మాట్లాడి, అధికారంలోకి వచ్చాక మరోలా వ్యవహరించడం ఏ పార్టీ నేతలకయినా తగదు. అలా ప్రవర్తించడం తప్పు" అంటూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఇప్పుడు ఆయన చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికుల సమ్మె కొనసాగుతున్న వేళ, ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

**జగ్గారెడ్డి కామెంట్స్ ఇలా!**

"కాంగ్రెస్ అయినా, బీఆర్ఎస్ అయినా, బీజేపీ అయినా... రాష్ట్రంలో అయినా కేంద్రంలో అయినా సరే. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట, అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట ఎవరు మాట్లాడినా తప్పే. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రశ్నించడం, డిమాండ్ చేయడం. ప్రతిపక్షం నుంచి తిరిగి అధికారంలోకి వచ్చినప్పుడు వాటిని విస్మరించడం తగదు. ఇది ఏ పార్టీ చేసినా తప్పే"నంటూ ఆయన స్పష్టం చేశారు.





# జగ్గారెడ్డి ఆధ్వర్యంలో... సైకిళ్ల పంపిణీ!

- సంగారెడ్డి పట్టణంలోని 27 మంది పేపర్ బాయ్స్ కు సైకిళ్లను అందించిన జగ్గారెడ్డి
- భవిష్యత్తులో వారికి పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలూ కల్పిస్తామని హామీ
- పేర్లు నమోదు చేసుకున్న చిన్నారులకు విడతలవారీగా సైకిళ్లు అందించేలా చర్యలు

**కందిలి, సంగారెడ్డి**

సంగారెడ్డి పట్టణంలో 27 మంది పేపర్ బాయ్స్ కు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గురువారం సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ బాలలు, యువకులు కొన్నేళ్లుగా సంగారెడ్డి పట్టణంలో వివిధ పత్రికల ఏజెంట్ల వద్ద పేపర్ బాయ్స్ గా పనిచేస్తున్నారు. వీరు తమ జీవనోపాధి కొనసాగాలంటే కొత్త సైకిళ్లు కావాలంటూ గతంలో జగ్గారెడ్డి కార్యాలయానికి వచ్చి తమ పేర్లు నమోదు చేయించుకున్నారు. దీంతో వారికి గురువారం సైకిళ్లను పంపిణీ చేశారు.

**పంపిణీ సందర్భంగా... వారితో ముచ్చట్లు!**

"మీరంతా పేపర్ వేస్తున్నారా? ఏయే పత్రికల పేపర్లు వేస్తుంటారు? మీ అమ్మానాన్నలు ఏం చేస్తారు? ఎంత వరకు చదువుకున్నారు? ఎందుకు చదువు మధ్యలోనే ఆపేశారు? భవిష్యత్తులో ఏం చేయాలనుకుంటున్నారు?" అంటూ జగ్గారెడ్డి వారితో మాట కలిపారు. రానున్న రోజుల్లో సంగారెడ్డి నియోజకవర్గంలో పరిశ్రమలు రానున్నాయని, ఆసక్తి ఉన్నవారు తమ కార్యాలయంలో సంప్రదిస్తే ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వారికి భరోసా కల్పించారు.

**మరో 500 మందికి.. విడతల వారీగా!**

తమకు సైకిళ్లు కావాలని సంగారెడ్డి నియోజకవర్గానికి చెందిన దాదాపు 500 మంది విద్యార్థులు ఇప్పటికే తమ పేర్లు నమోదు చేసుకున్నారు. వీరందరికీ విడతల వారీగా సైకిళ్లు పంపిణీ చేయాలని తమ టీంకు జగ్గారెడ్డి చెప్పారు. ప్రస్తుతం 200 సైకిళ్లు తెచ్చామని, వాటిని రోజుకు కొన్ని చొప్పున, ఇప్పటికే పేర్లు నమోదు చేసుకున్న వారికి అందిస్తామని వారు జగ్గారెడ్డికి వివరించారు. కొత్త సైకిళ్లను అందుకున్న 27 మంది పేపర్ బాయ్స్ సంతోషం వ్యక్తం చేస్తూ, జగ్గారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.









## సంగారెడ్డి పట్టణవాసులకు ఆహ్లాదాన్ని పంచేలా..

# అన్ని హంగులతో రాజీవ్ పార్కు అభివృద్ధి!

- రూ.3కోట్ల నిధులను వెచ్చిస్తూ తీర్చిదిద్దేలా ప్రణాళిక
- పూర్వ వైభవం తెచ్చేందుకు జగ్గారెడ్డి, నిర్మల కృషి
- కొద్దిరోజులుగా వేగం పుంజుకున్న పునరుద్ధరణ పనులు
- త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా చర్యలు
- పిల్లలు, పెద్దలు సంతోషంగా గడిపేందుకు అనువైన అన్ని వసతులు కల్పిస్తామంటున్న అధికారులు
- పనులు సాగుతున్న తీరుపై 'కందిలి' అందిస్తున్న చిత్ర కథనం

కందిలి, సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణవాసులకు ఆహ్లాదాన్ని పంచేలా రాజీవ్ పార్కును తీర్చిదిద్దుతున్నారు. వాటర్ ఫౌంటేయిన్లు, ఓపెన్ జిమ్, పిల్లలు ఆడుకునేందుకు వీలుగా పరికరాలు, పెద్దలు విశ్రాంతి తీసుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు, ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్ చేసుకునేందుకు వసతులు.. ఇలా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు. చాలా కాలంగా మరమ్మతులకు నోచుకోకుండా, అధ్వానంగా మారిన రాజీవ్ పార్కుకు పునర్ వైభవం తెచ్చేలా కృషి కొనసాగుతోంది.

**రూ.3కోట్ల నిధులు!**

రాజీవ్ పార్కును ప్రజలకు అందుబాటులోకి తెచ్చే అంశమై జగ్గారెడ్డి, నిర్మల ప్రత్యేక దృష్టిసారించారు. ఇందులో భాగంగానే రూ.3కోట్ల సీడీఎంఏ నిధులు తెప్పించారు. ప్రస్తుతం పనులు వేగం పుంజుకున్నాయి. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి స్వయంగా ఈ పనులను పర్యవేక్షిస్తున్నారు. త్వరలోనే పార్కును అన్ని హంగులతో ప్రజలకు ఆహ్లాదం పంచేలా సిద్ధం చేయనున్నారు.







